సాక్షి కామారెడ్డి

శనివారం । 28 । జూన్ । 2025



### నిర్ణయించిన ధరకే..

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం బిచ్కుంద, పెద్దకొడప్‌గల్ మండలాలలో పర్యటించారు.

- 8లో ▸



### ఇచ్చిన మాట..

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి దోమకొండ, బీబీపేట మండలాలలో పర్యటించి, అభివృద్ధి పనులను ప్రారంభించారు.

- 9లో ▸

### వాతావరణం

గరిష్టం/కనిష్టం
32.5 /22.0

ఉదయం చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమవుతుంది. అక్కడక్కడ జల్లులు కురిసే అవకాశాలు ఉన్నాయి.

## వణుకు పుట్టిస్తున్న పోలీస్ బాస్!

- విధుల్లో నిర్లక్ష్యం, తప్పుడు పనులపై సీరియస్
- జిల్లాలో పదిమందిపై సస్పెన్షన్ వేటు
- ఇందులో ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు..

విధులను నిర్లక్ష్యం చేయడం, ప్రజలతో అమర్యాదకరంగా ప్రవర్తించడం, తప్పుడు పనులకు పాల్పడడం వంటి వాటి విషయంలో ఎస్పీ రాజేశ్ చంద్ర కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఎవరినీ ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆయన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మూడున్నర నెలల్లోనే పది మందిపై సస్పెన్షన్ వేటు వేశారు.



సాక్షి ప్రతినిధి, కామారెడ్డి : జిల్లా ఎస్పీగా రాజేశ్ చంద్ర బాధ్యతలు చేపట్టిన తర్వాత దాదాపు అన్ని పో లీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఏ స్టేషన్‌కు వెళ్లినా అక్కడి రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలను క్షు ణ్ణంగా పరిశీలిస్తున్నారు. రికార్డుల నిర్వహణ సరిగా లేని ఠాణాల్లో అక్క డి అధికారులకు ఎలా నిర్వహించాలన్న దానిపై అవగాహన కల్పిస్తూ పద్ధతి మా ర్చుకోవాలని సూచిస్తున్నారు. ఆయా పో లీస్ స్టేషన్లలో పనిచేసే రైటర్‌లు, కోర్టు డ్యూటీ నిర్వహించే కానిస్టేబుళ్ల నుంచి మొదలుకుని అన్ని విభాగాల సిబ్బందితో పలుమార్లు సమీక్షలు నిర్వహించి అక్రమాలకు, అవినీతికి తావులేకుండా పనిచేయాల ని ఆదేశిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేసినా, కేసుల పరిశోధన సరిగా లేకపోయినా, డబ్బుల వసూళ్లకు పాల్పడినా, ఫిర్యాదుదారులతో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, వారికి సరైన గౌరవం ఇవ్వకపోయినా చర్యలు తీసుకుంటున్నారు. ఇదే సమయంలో విధి నిర్వహణలో బాగా పనిచేసేవారిని అభినందిస్తున్నారు.

### పోలీసు అధికారులు, సిబ్బంది బదిలీలు..

జిల్లాలో ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డుల బదిలీలు నిర్వహించారు. నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసిన హెడ్ కానిస్టేబుళ్లు, మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన ఏఎస్సైలను వారు కోరుకున్న స్థానానికి ట్రాన్స్‌ఫర్ చేశారు. అలాగే చాలాకాలంగా ఒకేచోట పని చేస్తున్న కానిస్టేబుళ్లు, హోంగార్డులకు కూడా స్థానచలనం కల్పించారు. 63 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడుగురు ఏఆర్ కానిస్టేబుళ్లు, 79 మంది హోంగార్డులను కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేశారు.



### బాధ్యతగా పనిచేసే వారికి ప్రశంసలు

విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ట పెంచేలా పనిచేస్తున్న అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఎప్పటికప్పుడు ప్రశంసిస్తున్నారు. వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. జిల్లాలో వివిధ సందర్భాల్లో చురుకుగా పనిచేసిన ఇరవై మందికిపైగా పోలీసు సిబ్బందిని ఆయన సన్మానించారు. తన ఎక్స్(ట్విటర్) ఖాతాలో వారిని అభినందిస్తూ పోస్టులు పెడుతున్నారు. నిజాయితీగా, బాధ్యతగా పనిచేసి పోలీసు శాఖకు పేరు తేవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని ఆయన పేర్కొంటున్నారు.

### మూడున్నర నెలల్లో..

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేసిన పది మందిపై ఎస్పీ కఠిన చర్యలు తీసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించడంతోపాటు బాధితులు, ఫిర్యాదుదారులు, నిందితుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న వారి పై చర్యలకు ఉపక్రమించారు. రామారెడ్డి ఎస్సై రమేశ్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిపై ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేశారు. దీంతో వారి ద్దరినీ సస్పెండ్ చేశారు. అలాగే ఇద్దరు హెడ్ కా నిస్టేబుళ్లు, ఐదుగురు కానిస్టేబుళ్లు, ఒక హోంగార్డుపైనా సస్పెన్షన్ వేటు పడింది. బాన్సువాడ లో తాగి న్యూసెన్స్ చేసిన వ్యక్తి విషయంలో వ చ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన కానిస్టేబుల్ కిరణ్, హోంగార్డు గంగాధర్ దురుసుగా ప్రవర్తించడాన్ని ఎస్పీ సీరియస్‌గా పరిగణించా రు. వారిద్దరినీ సస్పెండ్ చేశారు. జుక్కల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ అంబర్‌సింగ్ పోలీ సు స్టేషన్‌కు వచ్చిన బాధితులు, నేరస్తులతో చ నువుగా ఉంటూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తానని డబ్బులు డిమాండ్ చేస్తున్న విషయం ఎస్పీ దృష్టికి రాగా ఆయనపై చర్యలు తీసుకు న్నారు. నిజాంసాగర్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్ మోహన్‌సింగ్ అనైతిక ప్రవర్తనపై సీరియ స్ అయి సస్పెండ్ చేశారు. నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్ రాకేశ్‌గౌడ్ మ ద్యం సేవించి వాహనం నడిపినందుకు సస్పెన్షన్‌కు గురయ్యాడు. పాస్‌పోర్టు జారీ విషయంలో క్లియరెన్స్ ఇచ్చే విషయంలో దొర్లిన తప్పిదానికి స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణపై చర్యలు తీసుకున్నారు.

## ఇంటిగ్రేటెడ్ లేట్!

- తొలివిడతలో జుక్కల్ నియోజక వర్గానికి మంజూరు
- శంకుస్థాపన చేసి ఆరు నెలలు..
- ఇప్పటికీ టెండర్ల దశ దాటని ప్రక్రియ

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం గురుకు ల విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రె సిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. అన్ని కులాల విద్యార్థులు ఒకే దగ్గర చదువుకునేలా సమీకృత గురుకులాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. సొంత భవనాలు నిర్మించి ప్రారంభించాలని ని ర్ణయించింది. తొలి విడతలో జిల్లాలోని జుక్కల్ నియోజక వర్గానికి స్కూల్ మంజూరైంది. మద్నూర్ మండల కేంద్రంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలు నిర్మించేందుకు గతేడాది డిసెంబర్ 7న అప్పటి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శంకుస్థాపన చేశారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలు, సౌకర్యాల కల్పన కోసం రూ. 200 కోట్లు మంజూరు చేశారు. ఆర్థిక శాఖ నుంచి కూడా నిధులు విడుదలయ్యాయి. నియోజక వర్గం పరిధిలోని ఆయా ప్రాంతాల నుంచి 2,500 మంది విద్యార్థులు చదువుకునేలా ఈ పాఠశాల నిర్మించేందుకు ప్లాన్ చేశారు. అలాగే రెండో విడతలో ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజక వర్గాలకు మంజూరయ్యాయి. ఎల్లారెడ్డి నియోజక వర్గంలో లింగంపేట మండలం మోతె గ్రామంలో, బాన్సువాడ నియోజక వర్గానికి సంబంధించి నిజామాబాద్ జిల్లా పరిధిలో స్కూల్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు వెలుబడ్డాయి. ఇక మిగిలింది కామారెడ్డి నియోజక వర్గం మాత్రమే. మరో విడతలో కామారెడ్డికి మంజూరవుతుందని భావిస్తున్నారు.

### ఎన్నో ఆశలు..

అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదువుకునేలా కార్పొరేట్‌ను తలదన్నే రీతిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఈ స్కూల్‌పై ఆశలు పెట్టుకున్నారు. అందులో సీటు వస్తే తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తున్నారు.



మద్నూర్‌లో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల భవనానికి వేసిన శిలాఫలకం

### నెలలు గడుస్తున్నా..

మద్నూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడిచాయి. ఇప్పటికీ టెండర్లు కూడా పూర్తవలేదు. తొలి విడతలో ఇంటిగ్రేటెడ్ గురుకులాలు మంజూరైన ఇతర జిల్లాల్లో టెండర్లు పూర్తవడం గమనార్హం. రెండేళ్లలో భవనాల నిర్మాణం పూర్తి చేసి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించాలన్నది సర్కారు లక్ష్యం. అయితే మద్నూర్‌లో ఇంకా టెండర్ల దశ కూడా దాటలేదు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడానికి చాలా సమయం తీసుకుంటుంది. తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థ అగ్రిమెంట్ ప్రాసెస్‌కు కూడా సమయం పడుతుంది. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు స్పందించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## న్యూస్‌రీల్

### 'నాణ్యమైన భోజనాన్ని అందించాలి'



మాచారెడ్డి : విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన భోజనాన్ని అందించాలని అదనపు కలెక్టర్ చందర్ నాయక్ సూచించారు. శుక్రవారం ఆయన మాచారెడ్డిలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, పీహెచ్‌సీని పరిశీలించారు. మహిళా సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి రమేష్, తహసీల్దార్ సరళ, ఎంపీడీవో గోపిబాబు, ఏపీవో సాయిబాబా, ఎంపీవో సురేందర్, ఏపీఎం శ్రీనివాస్, బీసీ హాస్టల్ వార్డెన్ చక్రధర్ ఉన్నారు.

### 'కేజీబీవీలో నూతన కోర్సులు ప్రారంభం'



రాజంపేట : మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్‌లో ఫార్మా టెక్నాలజీ, కమర్షియల్ గార్మెంట్స్ టెక్నాలజీ కోర్సులను ప్రారంభించారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డీఈవో రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు నూతన కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి, జీఈసీవో సుకన్య, ఎంపీడీవో రఘురాం, తహసీల్దార్ జానకి పాల్గొన్నారు.

### సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన దేవరాజ్ గౌడ్



కామారెడ్డి క్రైం/కామారెడ్డి టౌన్: ఫోన్ ట్యాపింగ్ కేసులో డీసీసీ లీగల్ సెల్ చైర్మన్ దేవరాజ్ గౌడ్ శుక్రవారం వాంగ్మూలం ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డిలోని పలువురు ప్రతిపక్ష నేతల ఫోన్‌లు ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ విచారణలో తేలిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో దేవరాజ్ గౌడ్ ఒకరు. సిట్ అధికారులు ఫోన్ చేసి ఆయనను వాంగ్మూలం ఇవ్వాలని కోరారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ బయట మీడియాతో మాట్లాడారు. దర్యాప్తును వేగవంతం చేసి దోషులకు శిక్ష పడేలా చూడాలని సిట్ అధికారులను కోరానన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రామా గౌడ్, నంద రమేశ్, దర్శన్, రాజు ఉన్నారు.

### సీఎం ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లాకు గుర్తింపు



కామారెడ్డి క్రైం : పోలీసు శాఖకు సంబంధించిన సీఎం ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా మంచి పనితీరుతో గుర్తింపు తెచ్చుకుందని ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. రాష్ట్ర పోలీసు శాఖ కార్యాలయం నుంచి శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ జితేందర్ ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు. ఇందులో కామారెడ్డి జిల్లాకు సంబంధించి ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకపోవడంతో జిల్లా నోడల్ అధికారి ఏఎస్పీ నరసింహారెడ్డికి ప్రశంసా పత్రం అందించారని ఎస్పీ తెలిపారు.

### ఎస్సెస్సీ సప్లిమెంటరీలో 90.67 శాతం ఉత్తీర్ణత

కామారెడ్డి టౌన్ : ఎస్సెస్సీ సప్లిమెంటరీ ఫలితాలు శుక్రవారం వెల్లడయ్యాయి. జిల్లాలో 675 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 612 మంది పాస్ అయ్యారు. 90.67 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. బాలురు 422 మంది పరీక్ష రాయగా 376 మంది, బాలికలు 253 మందికిగాను 236 మంది పాసయ్యారని డీఈవో రాజు తెలిపారు.

## 'అటవీ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించం'

సాక్షి ఎఫెక్ట్..

పెద్దకొడప్‌గల్: అటవీ భూములను ఎవరు ఆక్రమించినా ఉపేక్షించబోమని జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత హెచ్చరించారు. కాటేపల్లి తండా శివారులో అటవీ భూములు కబ్జా అవుతున్న విషయమై ఈనెల 2న సాక్షిలో ప్రచురితమైన కథనంపై డీఎఫ్‌వో నిఖిత స్పందించారు. శుక్రవారం ఆక్రమణకు గురైన అటవీ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ భూముల జోలికి వెళ్లవద్దన్నారు. కాటేపల్లి తండా శివారులో అటవీ భూమి ఆక్రమణకు గురైందని, ఆ భూమిలో త్వరలో అటవీశాఖ తరఫున మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం తండా వాసులు మాట్లాడుతూ తమ తండా పరిధిలో అటవీ భూములను ఫారెస్ట్ అధికారులు గుర్తించిన విధంగానే ఇతర ప్రాంతాలలో కూడా కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకుంటేనే తాము కబ్జా చేసిన భూములను వదులుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజనల్ ఫారెస్ట్ అధికారి సునీత, పిట్లం ఎఫ్‌ఆర్‌వో రవికుమార్, కౌలాస్ డీఆర్‌వో అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



కాటేపల్లి తండాలో అటవీ భూములను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో నిఖిత

## పోచారం నీరే ఆధారం

- వర్షాకాలం మొదలై మూడువారాలు
- వానలు లేక.. చుక్క నీరు రాక..
- డెడ్‌స్టోరేజీలోనే ప్రాజెక్టు నీటిమట్టం
- ఆయకట్టు భూముల్లో మొదలు కాని పంటల సాగు

నాగిరెడ్డిపేట : నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల వరప్రదాయినిగా పేరొందిన పోచారం ప్రాజెక్టులో నీటిమట్టం డెడ్‌స్టోరేజీలో ఉంది. వర్షాకాలంలో సరైన వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరలేదు. దీంతో ఆయకట్టు రైతాంగం ఆందోళన చెందుతోంది.

### వర్షాలు లేక..

జిల్లాలోని గాంధారి, తాడ్వాయి, లింగంపేట మండలాల్లో కురిసే వర్షాలతో పోచారం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతుంది. జూన్, జూలై మాసాల్లో కురిసే వర్షాలతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుంది. ఈసారి జూన్ నెల ముగింపునకు వస్తున్నా సరైన వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి చుక్కనీరు కూడా రాలేదు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1.820 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం డెడ్‌స్టోరేజీ(0.199 టీఎంసీ)లో ఉంది. ఈ యేడు ముందస్తుగా కురిసిన వర్షాలతో పోచారం ఆయకట్టు రైతులు సంబరపడ్డప్పటికీ ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో ఆందోళన చెందుతున్నారు.



వెలవెలబోతున్న పోచారం ప్రాజెక్టు

### పనులు ప్రారంభించని రైతులు

పోచారం ఆయకట్టుకు ప్రాజెక్టు నీరే ఆధారం. ప్రాజెక్టునుంచి వచ్చే నీటిపై ఆధారపడే పంటలు సాగు చేస్తారు. ప్రాజెక్టుపై ఆధారపడి ఏటా వానాకాలంలో అధికారికంగా 10,500 ఎకరాలలో, అనధికారికంగా మరో 5 వేల ఎకరాలలో పంటలు సాగవుతాయి. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం డెడ్‌స్టోరేజీలో ఉండడంతో రైతులు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారు. నీరు లేకపోవడంతో సాగు పనులు మొదలు పెట్టలేకపోతున్నారు. దీంతో ఆయకట్టు పరిధిలో భూములు చాలావరకు బీడుగానే కనిపిస్తున్నాయి.

### నీరొస్తేనే సాగు పనులు..



నాకు ఎకరం భూమి ఉంది. ప్రాజెక్టు నీటితోనే పంటలు పండిస్తాం. ఈ యేడు ప్రాజెక్టులోకి చుక్క నీరు రాలేదు. ప్రాజెక్టులోకి వరదనీరు వస్తేనే మాకు పంటల సాగు మీద నమ్మకం కలుగుతుంది.

– లక్ష్మయ్య, ఆయకట్టు రైతు, గోలిలింగాల

### నీళ్ల కోసం ఎదురుచూస్తున్నం



పోచారం ప్రాజెక్టు ఆయకట్టు కింద నాకు ఎకరంనర భూమి ఉంది. ప్రాజెక్టులోకి నీరు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాం. ప్రాజెక్టులోకి వరదరాక ప్రారంభంకాగానే పంటల సాగు పనులు మొదలుపెడతాం.

– అంతన్నగారి రవి, ఆయకట్టు రైతు, వాడి

## 'పౌర హక్కులను కాలరాసిన ఘనత కాంగ్రెస్‌దే'

కామారెడ్డి టౌన్: భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌర హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు నియంత పాలన సాగించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లయిన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయమన్నారు. ప్రజాస్వామ్య పునాదులను కదిలించడానికి నాటి ప్రధాని ఇందిరా గాంధీ నియంతగా వ్యవహరించారని విమర్శించారు. ఇందిరా గాంధీ ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన రోజు దేశమంతా చీకటితో నిండిన రోజని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ వ్యాఖ్యానించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఫొటో ప్రదర్శనను తిలకించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆనాడు ఉద్యమంలో పాల్గొన్న రంజిత్ మోహన్, రాజిరెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, మాజీ అధ్యక్షురాలు అరుణతార, రాష్ట్ర నాయకులు మురళీధర్‌గౌడ్, బాణాల లక్ష్మారెడ్డి, పైలా కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాయకులు వేణు, రవీందర్, లింగారావు, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్

## సీఎస్‌ను కలిసిన కలెక్టర్

కామారెడ్డి క్రైం: హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును రాష్ట్రంలోని 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, గతంలో ఇక్కడ పనిచేసిన జితేష్ వి పాటిల్ ఉన్నారు.



సీఎస్‌కు మొక్కను అందిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

## 'స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి'



మాట్లాడుతున్న స్వదేశీ జాగరణ్ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన్ ప్రముఖ్ జగదీశ్

కామారెడ్డి అర్బన్ : ప్రజలు స్వదేశీ ఉత్పత్తులనే వినియోగించాలని స్వదేశీ జాగరణ్ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన్ ప్రముఖ్ జగదీశ్ కోరారు. శుక్రవారం లింగాపూర్‌లోని ఎస్‌పీఆర్ హైస్కూల్‌లో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో 'స్వదేశీ విధానాలు, స్వావలంబి భారత్ అభియాన్‌లో విద్యార్థుల పాత్ర' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జగదీశ్ మాట్లాడుతూ పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు మనకు తెలియకుండానే ఎన్నో విదేశీ వస్తువులను వినియోగిస్తున్నామన్నారు. దీనివల్ల మన ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందన్నారు. ప్రధానంగా చైనా, తుర్కియే, అమెరికా వస్తువుల వినియోగాన్ని నిలిపివేయాలన్నారు. స్థానికంగా ఉన్న దుకాణాల్లోనే స్వదేశీ కంపెనీ వస్తువులనే కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత యువ ప్రముఖ్ రాహుల్ కుమార్, జిల్లా సంఘర్షణ ప్రముఖ్ సంతోష్‌గౌడ్, కాలేజ్ ప్రిన్సిపల్ కొమిరెడ్డి మారుతి, ప్రతినిధులు అంజనేయులు, సాహిత్, మనీష్, విశ్రాంత అధ్యాపకులు రంజిత్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### వసతి గృహం తనిఖీ



**కామారెడ్డి టౌన్:** జిల్లా కేంద్రం భవానీనగర్‌లోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి(డీటీడబ్ల్యూవో) సతీష్ యాదవ్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారి నవీన్ పాల్గొన్నారు.

**సదాశివనగర్‌లో గ్రంథాలయం..**

**సదాశివనగర్(ఎల్లారెడ్డి):** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న నెలవారి మేగజైన్‌లు, వార్తా పత్రికలు, పుస్తకాల గురించి ఆరా తీశారు. నిరుద్యోగులకు స్టడీ కుర్చీలను తెప్పించాలని కోరారు. సంబంధిత వివరాలను జిల్లా కార్యాలయానికి పంపించాలని గ్రంథపాలకుడు శ్రీనివాస్‌కు సూచించారు.

### సమ్మె నోటీసు అందజేత

**కామారెడ్డి టౌన్:** జులై 9న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మె నోటీసును తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డికి అందజేశారు. సమ్మెలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. యూనియన్ అధ్యక్షుడు అయాజ్‌బేగ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, కార్మికులు పాల్గొన్నారు.

### తీర్థయాత్రలకు బస్సు సౌకర్యం



**బాన్సువాడ:** బాన్సువాడ నుంచి తీర్థయాత్రలకు బస్సు సౌకర్యం ప్రారంభించినట్లు ఆర్టీసీ డీఎం సరితాదేవి తెలిపారు. శుక్రవారం బాన్సువాడ నుంచి యాదగిరిగుట్ట, స్వర్ణగిరికి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భద్రాచలం, కాళేశ్వరం, ధర్మపురి, ఘనగపూర్, వేములవాడ, మెదక్ చర్చి, రహమాతాబాద్ దర్గా తదితర ప్రాంతాలకు బస్సు సర్వీసు అందుబాటులో ఉంటాయన్నారు. డీలక్స్ బస్సులో కనీసం 35 సీట్లు బుక్ చేయాల్సి ఉంటుందని అన్నారు. పూర్తి వివరాలకు గోపికృష్ణ 9063408477ను సంప్రదించాలని సూచించారు.

# రైతు వేదిక.. భారం కాదిక

- సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రణాళికలు
- ఆ దిశగా అడుగులు వేస్తోన్న ప్రభుత్వం
- ఇప్పటికే ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు



ఆజామాబాద్ రైతు వేదిక

**ఎల్లారెడ్డి:** ప్రారంభించిన నాటి నుంచి నిర్వహణకు ఎలాంటి నిధులు మంజూరు కాక, వ్యవసాయ శాఖకు గుదిబండలుగా మారిన రైతు వేదికల దశ తిరగనుంది. రైతు వేదికలపై సోలార్ ప్లాంటులను ఏర్పాటు చేసి వాటికి సాలీనా రూ.25 వేల వార్షికాదాయం వచ్చేలా ప్రభుత్వం పథక రచన చేయనుంది. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ అధికారులు తక్షణం అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల ఏర్పాటుకు నడుం కట్టింది. 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌గా గుర్తించి ప్రతి క్లస్టర్‌కు ఒక రైతు వేదిక నిర్మాణం చేపట్టింది. కామారెడ్డి జిల్లాలో ఈ క్రమంలో 104 రైతు వేదికలను నిర్మించారు. రైతు వేదికల నిర్మాణం తర్వాత వాటి నిర్వహణ కోసం ఒకే ఒక మారు నిధులు మంజూరైనట్లు తెలిసింది. నాటి నుంచి నేటి వరకు నిర్వహణ నిధులు రాక రైతు వేదికలు వ్యవసాయ విస్తరణాధికారులకు(ఏఈవో) భారంగా మారాయి. రైతు వేదికల నిర్వహణలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య విద్యుత్ బిల్లుల చెల్లింపులు. నిర్వహణ నిధులు రాకపోవడంతో రైతు వేదికలలో ఏళ్ల తరబడి విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి. సోమవారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం పథకం కోసం రైతు వేదికల విద్యుత్ బకాయిల చెల్లింపునకు కొద్దో గొప్పో నిధులు ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు తెలిసింది. రైతు వేదికల నిర్వహణ ఖర్చులకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా వాటికి సోలార్ ప్లాంటులను అమర్చి స్వయం సమృద్ధిగా మార్చాలని ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రధాన మంత్రి కుసుమ్ యోజన కింద రైతు వేదికలతో పాటు మార్కెట్‌యార్డులు, రైతు బజార్లలోనూ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు సిద్ధమవుతోంది యంత్రాంగం. ప్రతి రైతు వేదికపై 5 కిలో వాట్ల సోలార్ ప్లాంట్ అమర్చేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. సోలార్ యూనిట్ ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్‌లో వేదిక అవసరాలకు వాడుకుని మిగితా విద్యుత్‌ను విద్యుత్ శాఖకు అమ్ముకుని ఆదాయం పొందేలా ప్రభుత్వం పథకం సిద్ధం చేస్తోంది. విద్యుత్ శాఖకు మిగులు విద్యుత్ అమ్మడం ద్వారా ఏటా రూ.25 వేల వార్షికాదాయం రైతు వేదికలకు కలుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో అమలు చేయనున్న ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టారని అధికారులు అంటున్నారు.

#### విధి విధానాలు రావాల్సి ఉంది

రైతు వేదికలను స్వయం సమృద్ధి పరిచేందుకు వాటిపై సోలార్‌యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. పైలట్ ప్రాజెక్టుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు యూనిట్లు ఏర్పాటు చేశారు. త్వరలో రెడ్కో అధికారులతో అనుసంధానం చేసి యూనిట్ల ఏర్పాటుకు వ్యూహ రచన చేస్తున్నారు.

– తిరుమల ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి, కామారెడ్డి

# పోచంపాడే.. శ్రీరాంసాగర్



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్



కోదండ రామాలయం

**మీకు తెలుసా?**

మెండోరా మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ముందుగా పోచంపాడ్ ప్రాజెక్ట్‌గా పిలిచేవారు.

- 1978లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చిన నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి పోచంపాడ్‌ను శ్రీరాంసాగర్‌గా పేరు మార్చారు.
- పోచంపాడ్‌లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోచంపాడ్‌ను పాడ్ అనడం బాగుండదని సీఎంకు విన్నవించడంతో పేరు మార్పు జరిగింది.
- పోచంపాడ్‌లో గోదావరి తీరాన కోదండ రామాలయం ఉండటంతో ఆ ఆలయం పేరు మీదుగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌గా పేరు మార్చారు.
- పోచంపాడ్ ప్రాజెక్టుకు 1963లో నాటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేయగా 1978లో పూర్తయింది.
- శ్రీరాంసాగర్ ప్రధాన కాలువలకు కూడా అప్పుడే కాకతీయ, లక్ష్మి, సరస్వతి కాలువలకు నామకరణం చేశారు.

– బాల్కొండ

# రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న సీజీఆర్ఈ మెంబర్ రాజాగౌడ్

**లింగంపేట(ఎల్లారెడ్డి):** ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాల్లో మందులు విక్రయించే సమయంలో రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని విద్యుత్ వినియోగదారుల ఫోరం సభ్యులు రాజాగౌడ్ హెచ్చరించారు. శుక్రవారం లింగంపేట రైతు వేదికలో భారతీయ కిసాన్ సంఘ్(బీకేఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. డీఏపీ, యూరియా బస్తాలు ప్రతి ఫర్టిలైజర్ షాపులో స్టాక్ వివరాలు ప్రదర్శించాలన్నారు. లింగంపేటలోని ఓ దుకాణం యజమాని రైతులు కొనుగోలు చేస్తున్న డీఏపీకి కార్బన్ ప్యాకెట్లు కొంటేనే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. అలాగే ఎల్లారెడ్డిలోని గ్రోమోర్ సెంటర్‌లో రైతులకు అవసరం లేని మందులు బలవంతంగా అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయాధికారికి వివరించగా.. రైతులకు బలవంతంగా కార్బన్ ప్యాకెట్లు అంటగడితే వెంటనే ఆ దుకాణాన్ని సీజ్ చేస్తామని చెప్పారని అన్నారు. బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు విఠల్, మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణయించిన ధరకే ఇసుక విక్రయించాలి

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

**బిచ్కుంద(జుక్కల్):** ఇందిరమ్మ ఇళ్లకు అధికారులు నిర్ణయించిన ధరతోనే ఇసుక విక్రయించాలని, అధిక ధరతో విక్రయిస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నారనే ఫిర్యాదులతో ఆమె స్పందించారు. మండల తహసీల్ కార్యాలయంలో శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎంపీఐ శ్రీనివాస్ ట్రాక్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. బిచ్కుంద మండలానికి రూ.2,500, జుక్కల్, మద్నూర్, పెద్దకొడప్‌గల్, పిట్లం మండలాలకు రూ.3,500, నిజాంసాగర్ మండలానికి రూ.4,000 ధరతో ఇసుక వేయాలన్నారు. ఒక్కో లబ్దిదారుని అవసరాన్ని బట్టి రెండు, మూడు ట్రాక్టర్ ఇసుక కోసం పర్మిట్లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బిచ్కుంద తహసీల్ కార్యాలయంలో అంటెడర్‌గా పని చేసిన హన్మండ్లు పదవీ విరమణ కార్యక్రమంలో ఆమె పాల్గొని సన్మానించారు.

**భూ సమస్యలు త్వరగా పరిష్కరించండి**

**పెద్దకొడప్‌గల్(జుక్కల్):** రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని అకస్మాతుగా తనిఖీ చేశారు. దరఖాస్తుల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని.. స్థానిక రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ దశరథ్, నాయబ్ తహసీల్దార్ రవికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

### విధుల్లో నిర్లక్ష్యం తగదు



**నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి):** ఐకేపీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని, గ్రామాల్లో ఐకేపీ ద్వారా చేపట్టనున్న వివిధ కార్యక్రమాల్లో మరింత ప్రగతి సాధించాలని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. మండల సమాఖ్య అధ్యక్షులు బెస్త శాంత, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్

### స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి

**ఎల్లారెడ్డి:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయానికి చేపట్టాల్సిన వ్యూహం గురించి దిశా నిర్దేశాలు జారీ చేశారు. నూతన మండల పార్టీ అధ్యక్షుల స్థానం కోసం పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న నాయకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని అన్నారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, సిరిసిల్లా జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

### ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



**తాడ్వాయి(ఎల్లారెడ్డి):** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2024–25 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు ఫీల్డు అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. సక్రమంగా పనిచేసిన కూలీలకు తక్కువ డబ్బులు ఇప్పించడం, పనులకు రాని కూలీలకు డబ్బులు వచ్చేలా చేయడం, మస్టర్లలో సరిగా కూలీల హాజరు వేయకపోవడం వంటి తప్పులు జరిగినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డీ ఆర్‌డీవో సురేందర్ మాట్లాడుతూ.. నిధులను పక్కదారి పట్టించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, డబ్బులను రికవరీ చేస్తామన్నారు. ఎర్రాపహాడ్ ఫీల్డు అసిస్టెంటు బాలురాజును సస్పెండ్ చేశారు. మండల ప్రత్యేక అధికారి శివకుమార్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ, ఎస్ఆర్పీ సాంబశివచారీ, ఇన్‌చార్జి ఏపీవో కృష్ణ గౌడ్, జీపీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి టౌన్:** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ఎంపిక కోసం ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఎస్.రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుంచి జులై 13 వరకు https://nationalawardstoteachers.education.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపిక మార్గదర్శకాల కోసం ఎంహెచ్‌ఆర్‌డీ వెబ్‌సైట్ https://www.education.gov.in ను సంప్రదించాలన్నారు.

### లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలి

**బాన్సువాడ రూరల్:** ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని ఎంపీడీవో ముజాహిద్ అన్నారు. బోర్లం గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో ముజాహిద్ పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించారు. బేస్‌మెంట్ నిర్మాణం పూర్తికాగానే రూ.లక్ష బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తామన్నారు. పంచాయతి కార్యదర్శి సాయికుమార్ ఉన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పనులకు భూమిపూజ

**బాన్సువాడ రూరల్:** ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులందరూ వెంటనే పనులు ప్రారంభించాలని హన్మాజీపేట్ పంచాయతీ కార్యదర్శి రాజేష్ అన్నారు. గ్రామస్తులతో కలిసి శుక్రవారం ఖాళీ స్థలంలో ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ బోనాల సుభాష్, నాయకులు వడ్ల శేఖర్, షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రైం కార్నర్

### ఇద్దరి మధ్య ఘర్షణ.. ఒకరి మృతి

**మోర్తాడ్:** మద్యం సేవిస్తూ ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడగా తీవ్ర గాయాలపాలైన ఒకరు మృతి చెందిన ఘటన మోర్తాడ్ మండలం దొన్కల్‌లో చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని నందిగుట్టకు చెందిన షేక్ రహమాన్(42) అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అలాగే ఇంటి నిర్మాణ కార్మికునిగా కూడా పని చేస్తున్న అతను నాలుగు రోజుల క్రితం అల్లెపు రాజు అనే వ్యక్తితో దొన్కల్‌లో పని చేయడానికి వచ్చాడు. ఇక్కడ పని చేస్తున్న రాజు, రహమాన్‌లు గురువారం అర్ధరాత్రి మద్యం సేవించారు. ఇద్దరి మధ్య వివాదం తలెత్తగా రాజు రహమాన్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో రహమాన్ తల, కాళ్లు, చేతులపై తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న బాధితుడిని ముత్యం అనే వ్యక్తి అంబులెన్స్‌లో శుక్రవారం ఆర్మూర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ, మోర్తాడ్ ఎస్సై విక్రమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### మద్యం మత్తులో కాలువలో పడి ఒకరి మృతి

**బీబీపేట:** మద్యం మత్తులో కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బీబీపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రభాకర్ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. బీబీపేటకు చెందిన శ్యాగ గణేశ్(45) మద్యానికి బానిస కావడంతో ఎలాంటి పనిచేయకుండా తిరుగుతుండేవాడు. మద్యం తాగుతూ బస్టాండ్ ఆవరణలో పడుకునేవాడు. గురువారం రాత్రి మద్యం తాగి స్థానిక వైన్స్ షాప్ దగ్గర ఉన్న మురికి కాలువ వద్ద పడుకున్నాడు. ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి మృతిచెందాడు. మృతుడి భార్య భార్య నర్సవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి జైలు

**ఖలీల్‌వాడి:** డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు ట్రాఫిక్ సీఐ పి ప్రసాద్ శుక్రవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 15 మందిని ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. వీరికి ట్రాఫిక్ పీఎస్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. పది మందికి రూ. పదివేను వేల జరిమానా, ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్షను జడ్జి విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

### పోలీసుల అదుపులో ఇద్దరు ఆకతాయిలు

**ఖలీల్‌వాడి:** నగరంలోని రెండవ టౌన్ పీఎస్‌లో పరిధిలోని ఉన్న దర్గా వద్ద ఇద్దరు ఆకతాయి యువకులను షీటీం సభ్యులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని షీటీమ్ సభ్యులు స్థానిక పీఎస్‌కు తరలించారు. విచారణ చేపట్టి వీరిపై కేసు నమోదు చేయనున్నట్లు సమాచారం.

### బాత్‌రూమ్ విషయంలో గొడవ



**రామారెడ్డి:** బాత్‌రూమ్ విషయంలో ఇద్దరు అన్నాదమ్ముళ్లు, వారి కుమారుల మధ్య జరిగిన గొడవలో పలువురు గాయపడినట్లు ఎస్సై రాజారాం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన నర్సయ్య, రాజయ్య ఇద్దరు అన్నాదమ్ముళ్లు. కాగా వీరికి చెందిన బాత్‌రూం విషయంలో గొడవ జరుగుతోంది. శుక్రవారం వారి మధ్య మళ్లీ గొడవ చోటు చేసుకుంది. మొదట రాజయ్యను తన అన్న నర్సయ్య కుమారుడు శ్రీకాంత్ గొడ్డలితో గాయపర్చాడు. ఆ తర్వాత చిన్న కుమారుడు శ్రీధర్ సైతం రాజయ్యను అతని కుమారుడు నరేశ్‌పై దాడి చేశాడు. దీంతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఇజ్రాయిల్ వీసాల పేరిట మోసం

- మూడు జిల్లాల నిరుద్యోగులకు టోకరా
- ఒక్కో వ్యక్తి నుంచి రూ. లక్ష చొప్పున వసూలు
- వీసాలు, పాస్‌పోర్టు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్న ఏజెంట్
- 50 మందికి పైగా బాధితులు

**మోర్తాడ్(బాల్కొండ):** 'ఇజ్రాయెల్‌లో ఉద్యోగం.. రూ. లక్షల జీతం ఉంటుంది' అని ఒక్కో నిరుద్యోగి నుంచి రూ. లక్ష చొప్పున వసూలు చేసి టోకరా ఇచ్చాడో గల్ఫ్ ఏజెంట్. ఏడాది కాలంగా వీసాలు ఇవ్వకుండా, పాస్‌పోర్టులు సైతం తనవద్దనే దాచుకొని వలస వెళ్లాలనుకునే వారిని వంచిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి కేంద్రంగా ట్రావెల్స్ నడిపిస్తున్న ఓ వ్యక్తి నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన 50 మందికి పైగా నిరుద్యోగుల నుంచి భారీ మొత్తంలో వసూలు చేశాడని సమాచారం. ఇజ్రాయెల్‌లో ఉపాధి లభిస్తే తక్కువ సమయంలో ఎక్కువ మొత్తం సంపాదించుకోవచ్చనే ఆశతో ఉన్న నిరుద్యోగులకు ఎరవేసిన ఏజెంట్ ఒక్కో వీసాకు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకూ ఖర్చు అవుతుందని నమ్మించాడు. ప్రతి నెలా రూ.3 లక్షల వరకూ సంపాదించుకోవచ్చని నిరుద్యోగులకు ఆశ చూపాడు. గల్ఫ్ దేశాల కంటే ఇజ్రాయెల్‌లో ఉపాధి బాగుందని అనేక మంది చెబుతుండటంతో ఏజెంట్‌ను నిరుద్యోగులు నమ్మి మోసపోయారు. వీసాలు చేతికి అందక, తమ డబ్బులు అతని వద్దనే ఉండిపోయాయని, పాస్‌పోర్టులు సైతం ఇవ్వకుండా ఏజెంట్ సతాయిస్తుండడంతో దిక్కుతోచకుండా ఉన్నామని బాధితులు వాపోతున్నారు. ట్రావెల్స్ కార్యాలయానికి వెళితే అక్కడ ఉన్న ఉద్యోగులు ఏదో సాకు చెబుతూ దాటవేస్తున్నారని జక్రాన్‌పల్లి మండలం మునిపల్లికి చెందిన బాధితుడు ఒకరు 'సాక్షి'కి చెప్పారు. తాము ఫోన్ చేస్తే ఏజెంట్ లిఫ్ట్ చేయడం లేదని, ట్రావెల్స్ కార్యాలయంలోని సిబ్బందిని వాకబు చేస్తే తాము సమాచారం ఇస్తామని చెబుతున్నారు తప్పా మరో అనుకూలమైన సమాధానం రావడం లేదని బాధితులు వాపోతున్నారు. ఒకవైపు ఇజ్రాయెల్‌లో శాంతియుత వాతావరణం దెబ్బతినగా అక్కడికే తరలిస్తామని ఏజెంట్లు మాత్రం నిరుద్యోగుల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు స్పందించి మోసగిస్తున్న ఏజెంట్ల ఆట కట్టించాలని పలువురు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల బాలుడి మృతి

- మేడ్చల్ జిల్లా దుండిగల్‌లో ఘటన



రాజు(ఫైల్)

**నిజామాబాద్ రూరల్:** మేడ్చల్ జిల్లా దుండిగల్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రూరల్ మండలం కేశాపూర్‌కు చెందిన ఓ బాలుడు మృతి చెందాడు. బాలుడి పై నుంచి టిప్పర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. రూరల్ మండలం కేశాపూర్‌కు చెందిన గుడిపల్లి రాజ్‌కుమార్ నిహారిక భార్యాభర్తలు. వీరు మేడ్చల్ జిల్లా దుండిగల్ పరిధి మల్లంపేట్‌లో గత ఆరేళ్లుగా నివాసం ఉంటున్నారు. వీరికి అభిమాన్ష్(6) కుమారుడు, ఓ పాప ఉన్నారు. స్థానిక గీతాంజలి పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నారు. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం తన తల్లి నిహారికతో కలిసి ఇంటి నుంచి స్కూటీపై పాఠశాలకు బయలుదేరాడు. మార్గమధ్యలో పల్లవి స్కూల్ జంక్షన్ దగ్గరికి రాగానే వెనుక నుంచి వచ్చిన టిప్పర్ స్కూటీని తాకింది. దీంతో బాలుడు స్కూటీపై నుంచి టిప్పర్ చక్రాల కిందపడిపోయాడు. ఈ ఘటనలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రెప్పపాటు కాలంలో జరిగిన ప్రమాదంలో కుమారుడిని కోల్పోయనంటూ ఆ తల్లి కన్నీరుమున్నీరయ్యింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు స్వగ్రామమైన కేశాపూర్‌లో సాయంత్రం బాలుడి అంత్యక్రియలు నిర్వహించారు. బాలుడి తల్లితండ్రులు రోదించిన తీరు గ్రామస్తులను కంటితడి పెట్టించింది. బాలుడి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# పిచ్చికుక్క దాడిలో పలువురికి గాయాలు



గాయాలైన చిన్నారి

**గాంధారి:** పిచ్చికుక్క దాడిలో పలువురు గాయాలపాలైన ఘటన గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఓ చిన్నారి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని ఎనిమిదో వార్డులో పిచ్చి కుక్క వీధుల్లో తిరుగుతూ కనబడిన వారందరిపై దాడి చేసి గాయపర్చింది. అమల, అమిక, పాపవ్వ, అనితతో పాటు ఇంటి బయట ఆడుకుంటున్న అమిక అనే చిన్నారిని గాయపర్చింది. పక్కింట్లో ఉండే పాపవ్వ అనే మహిళ కుక్క నుంచి చిన్నారిని విడిపించే ప్రయత్నం చేయగా ఆమెపై కూడా దాడి చేసింది. కుక్కకాటుకు గురైన వారందరిని స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా డాక్టర్ ప్రసన్న చికిత్స చేశారు. మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అంతేకాకుండా పిచ్చి కుక్క పశువులు, దూడలపై దాడి చేసి గాయపర్చింది. కాలనీ వాసులు వెంబడించి పిచ్చికుక్కను చంపేశారు.

### వసతి గృహానికి స్థలం కేటాయించండి




**కామారెడ్డి టౌన్:** జిల్లాలో మున్నూరు కాపు బాలబాలికల కోసం కావలసిన వసతి గృహానికి రెండు ఎకరాల స్థలము కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మున్నూరు కాపు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆయనని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి హాస్టల్‌కు స్థలం, భవన నిర్మాణానికి కావాల్సి నిధులు మంజూరు చేయించాలని కోరారు.

### జూలై 2న జగన్నాథ రథయాత్ర

**కామారెడ్డి అర్బన్:** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో జూలై 2న మధ్యాహ్నం 2 గంటలకు 3వ జగన్నాథ రథయాత్ర ఉత్సవం నిర్వహించనున్నట్లు స్థానిక ప్రతినిధి వెంకటదాస్ ప్రభు తెలిపారు. జగన్నాథ రథోత్సవం సాయిబాబా ఆలయం చౌరస్తా నుంచి జీవదాన్ మీదుగా సిరిసిల్లరోడ్డు శ్రీకన్యాక పరమేశ్వరి ఆలయం వరకు కొనసాగుతుందని, సాయంత్రం నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమానికి బరోడా ఇస్కాన్ అధ్యక్షుడు వాసుగోష్ ప్రభు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

### వంద రోజుల కార్యాచరణ అమలు



**బాన్సువాడ:** మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల కార్యాచరణ పక్కాగా అమలు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత బాన్సువాడలో వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మురికి కాలువల్లో దోమల మందు పిచికారీ చేయించారు. అనంతరం ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, సిబ్బంది హన్మండ్లు, సతీష్, లక్ష్మణ్, సురేందర్ తదితరులున్నారు.